ఖమ్మం

www.manamnews.com
epaper.manamnews.com

బుధవారం | ఖమ్మం
21 06 2023

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం

**మధిర, జూన్20(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.రవికుమార్, జి. అరుణ, డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత జి .అఫ్జల్, రవికుమార్, హరినాథ్ బాబు, పుణ్యవతి, సునీల్, నాగలక్ష్మి పాల్గొన్నారు. తెలంగాణ విద్యా దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర అభివృద్ధికి సహకరిస్తున్న పెద్దలు, శ్రేయోభిలాషులు, హితులు, సన్నిహితులు అందరికీ కూడా కూడా కళాశాల తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరావు , ఎస్ లక్ష్మీపతి రావు , కృపానందం , లక్ష్మి మేడం, కోటి రెడ్డి , చెడే శ్రీనివాస్ , పోలే సుధాకర్ , సంగమేశ్వర రావు, ఇమ్మడి శ్రీను, ఎస్ ఉమామహేశ్వరరావు, వరదరాజన్ జి. చందర్ రావు, పి. దేవ ప్రియుడు, నారాయణరావు, కే. వెంకటేశ్వరరావు, ఎం.అశోక్ కు కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు



అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర అభివృద్ధి పథంలో నడుస్తుందని ఈ కళాశాలలో ప్రస్తుతం దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో అడ్మిషన్ పొందాలని తెలియజేశారు. సన్మాన గ్రహీతలు అందరూ కూడా కళాశాల అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని కొనసాగిస్తామని తెలియజేశారు.